385 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

జారీ చేసిన డీఈఓ విజయకుమారి

సాక్షి, మేడ్చల్ జిల్లా: పదోతరగతి పరీక్షా పత్రాల ముల్యాంకనానికి రిపోర్ట్ చేయని ఉపాధ్యాయులకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎస్ఎస్సీ పరీక్షా పత్రాల ముల్యాంకనానికి సంబంధించి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని బాలానగర్ ఎస్ఎస్‌కేకే పాఠశాలలో క్యాంపు నిర్వహిస్తున్నారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఎస్ఎస్సీ ముల్యాంకనానికి సంబంధించిన క్యాంపులో రిపోర్ట్ చేయాల్సిన 385 మంది ఉపాధ్యాయులు హాజరు కాలేదు. ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తంచేసిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి అర్డర్లు తీసుకుని రిపోర్ట్ చేయని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గురువారం ఉదయం 9 గంటల వరకు అర్డర్లు పొందిన ఉపాధ్యాయులు రాకపోతే సీసీఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఈఓ హెచ్చరించారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించండి

సాక్షి, మేడ్చల్‌జిల్లా : గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్,చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికులకు నెలనెలా సక్రమంగా జీతాలు అందజేయకపోవటంతో వారి కుటుంబాలు అర్ధాకలితో జీవనాన్ని సాగించాల్సి పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో 61 గ్రామ పంచాతీలు ఉండగా, అత్యధిక వాటిల్లో కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. జిల్లాలోని లక్ష్మాపూర్,నాగాఆట్టిపల్లి,గోధుమకుంట, బండమదారం , శ్రీరంగవరం, కోనాయ్‌పల్లి, నూతనకల్, లింగాపూర్‌తండ, అలియాబాద్,మజీద్‌పూర్,ఎదులాబాద్, అంకుశాపూర్ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు 4 నెలలుగా వేతనాలు అందటం లేదని తెలిపారు.

బీజేపీ ఎన్నికల ప్రచారం రథం ప్రారంభం



ఘట్‌కేసర్: బీజేజీ ఎన్నికల ప్రచార రథాన్ని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు విప్పర్ల హనుమాన్, ప్రధాన కార్యదర్శి రామతీర్థ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివారెడ్డిగూడ శ్రీ వీరాంజనేయ ప్రపసన్నాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో మల్కాజ్‌గిరి బీజేపీ ఎన్నికల ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మధుగౌడ్, సిద్ధిరాజు, వీరేశం, నరేశ్‌ముదిరాజ్, రవిశంకర్, రాజశేఖర్‌రెడ్డి, చంద్రకాంత్‌యాదవ్, సుమిత్, సుదర్శన్, మహిపాల్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సమీపంలో స్వల్ప అగ్నిప్రమాదం



మంటలు ఆర్పుతున్న ఫైరింజన్ సిబ్బంది

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. పీఎస్ వెనకాల ఉన్న చెత్త కుప్పకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. అప్రమత్తమైన పోలీసులు చెర్లపల్లి అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారొచ్చి ఫైర్ ఇంజిన్ సాయంతో మంటలు ఆర్పివేశారు. చెత్తకుప్పకు సమీపంలో పోలీసుల స్వాధీనంలో ఉన్న వాహనాలు ఉన్నాయి. ముందే గమనించి మంటల ఆర్పివేయడంతో నష్టం జరగలేదు.

అభివృద్ధి పనుల పరిశీలన

కాప్రా: సాయిబాబాగనర్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పరిశీలించారు. డివిజన్ పర్యటనలో భాగంగా కాలనీలో వేస్తున్న రోడ్ల పనులు పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దాదాపు 10 నెలల క్రితం మంజూరైన రూ. 55 లక్షల నిధులతో ఈ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. డివిజన్ అభివృద్దే లక్ష్యంగా తాను ముందుకెళ్తున్నానని, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, హారీఫ్, అలీ, సోమనాథ్, ప్రదీప్, సిడిక్, మూర్తిజ, మాన్సింగ్, మధు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల నిజాయితీ

ఉప్పల్: ఉప్పల్ పోలీసులు మరో సారి తమ నిజాయితీని చాటుకున్నారు. ఉప్పల్ విటి కమాన్ రోడ్డులో ఓ వ్యక్తి పోగొట్టుకున్న నగదు బ్యాగ్‌ను బాధితునికి అప్పజెప్పి శభాష్ అనిపించుకున్నారు. పద్మావతి కాలనీల్లో నివాసముంటున్న విశ్రాంత ఉద్యోగి మంగళవారం సాయంత్రం బ్యాంకులో రూ. లక్ష డ్రా చేసుకుని బ్యాగ్‌లో పెట్టుకున్నాడు. మార్గ మధ్యలో ఓ కుక్కర్‌ను ఖరీదు చేశాడు. తిరిగి ఉప్పల్ వీటి కమన్ వద్ద ఏటీఎం వద్దకు చేరుకుని నగదులో నుంచి రూ. 50 వేలు తన జేబులో పెట్టుకున్నాడు. మిగిలిన రూ. 48 వేలను కుక్కర్ ఉన్న బ్యాగ్‌లో ఉంచి అక్కడే ఉంచి మరిచి పోయి వెళ్లిపోయాడు. అక్కడ బ్యాగ్ ఉన్న విషయాన్ని పోలీస్ పెట్రోలింగ్ హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ గమనించి ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో అందజేసారు. పాస్ బుక్ అదారంగా బాదితుడిని గుర్తించి మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి, సెక్టార్ ఎస్ఐ బుగ్గస్వ సమక్షంలో బాదితునికి నగదు బ్యాగ్‌ను అందజేశారు.

లక్ష్మీనర్సింహ కాలనీలో చైన్ స్నాచింగ్

కుషాయిగూడ: నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోంచి గుర్తు తెలియని దుండగుడు గొలుసు లాక్కెళ్లిన సంఘటన బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. కుషాయిగూడ, లక్ష్మీనర్సింహ కాలనీకి చెందిన అషపు రూప(19) టైలరింగ్ చేస్తుంది, భర్త పార్వతీశం ప్రైవేటు ఉద్యోగి. బుధవారం దారం ఉండలు తీసుకువచ్చేందుకు వెళ్తుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ గుర్తు తెలియని దుండగుడు ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. సమీపంలోని సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా మొదటి దశ ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్, వీవీప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియతో కలసి ఆయన ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాలలోని 2,425 పోలింగ్ కేంద్రాలకు ఆన్‌లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించామన్నారు. జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 కంట్రోల్ యూనిట్లు, 738 బ్యాలెట్ యూనిట్లు, 827 వీవీ ప్యాట్‌లను కేటాయించగా, మల్కాజిగిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూనిట్‌లు, 522బ్యాలెట్ యూనిట్లు, 585 వీవీప్యాట్‌లను, కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూనిట్లు, 521 బ్యాలెట్ యూనిట్లు, 583 వీవీప్యాట్‌లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 592 పోలింగ్ కేంద్రాలకు గానూ 740 కంట్రోల్ యూనిట్లు, 740 బ్యాలెట్ యూనిట్లు, 828 వీవీ ప్యాట్‌లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని 407 పోలింగ్ కేంద్రాలకుగానూ 508 కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వీవీ ప్యాట్‌లు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో మొత్తంగా 3,029 కంట్రోల్ యూనిట్లు, 3,029 బ్యాలెట్ యూనిట్లు, 3,393 వీవీప్యాట్‌లను కేటాయించామన్నారు. మొదటి ర్యాండమైజేషన్‌కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు



కమిషనర్‌ను కలిసిన సంఘం ప్రతినిధులు

బోడుప్పల్: అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా బుధవారం బోడుప్పల్ కమిషనర్ రామలింగంను ఆ కమిటీ ప్రతినిధులు కలిశారు. తమ కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు కోసం నిధులు కేటాయించాలని వారు కోరారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు రాపోలు ఉపేందర్, 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నర్సింహ, కోశాధికారి చిన్నింగల్ల వినయ్, సలహాదారులు రాపోలు రామస్వామి, మీసాల యాదగిరి, చీరాల జంగయ్య తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అల్వాల్: ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ ఏఎంవోహెచ్ మంజుల అన్నారు. అల్వాల్‌లోని జీవీపీ పాయింట్ల వద్ద పారిశుద్ధ్య కార్మికులు, ఎస్ఎఫ్ఏలు, జవాన్‌లు ముగ్గులు వేసి మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్తీ సమావేశాలు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని, ఆటోలో మాత్రమే చెత్త వేయాలని కాలనీవాసులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ ప్రభాకర్, జవాన్ చిత్తారి రాజు, ఎస్ఎఫ్ఏ వెంకటేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

'మల్లారెడ్డిపై రూ.20 కోట్ల పరువు నష్టం దావా వేశా'

మేడ్చల్: మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి తన యూనివర్శిటీ పేరుతో ఎన్నో భూకబ్జాలకు పాల్పడి ప్రజలకు ఉపయోగపడాల్సిన కుంటను మాయం చేశాడని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్ ఆరోపించాడు. గుండ్లపోచంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైసమ్మగూడలో ఉన్న కుంటను పూర్తిగా కబ్జాలు చేసి తన యునివర్సిటీలో కొంతస్థలం కలుపుకున్నాడని అన్నారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, నాటి సీఎం కేసీఆర్ మెప్పు పొందడానికి మూడు దఫాల్లో 32వేల మొక్కలు నాటి వాటిని ప్రస్తుతం పూర్తిగా తొలగించి భవనాలు నిర్మించారని అన్నారు. తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో హరితహారం కోసం వేల రూపాయాలు ఖర్చు చేయించి వేల మొక్కలు నాటించి వాటిని పూర్తిగా తొలగించారని అన్నారు.తనపై ఆయన ఇష్టానుసారంగా మాట్లాడారని తన వ్యక్తిగత ప్రతిష్ట దిగజారేవిధంగా మాట్లాడారని ఆయనపై 20కోట్ల పరువు నష్టం దావా వేసినట్లు ఈశ్వర్ తెలిపారు.

మైనర్ బాలికను వేధించిన వ్యక్తి రిమాండ్

ఘట్‌కేసర్: ప్రేమించాలని మైనర్ బాలికను వేధిస్తున్న వ్యక్తిని ఘట్‌కేసర్ పోలీసులు బుధవారం రిమాండ్‌కు తరలించారు. సీఐ సైదులు తెలిపిన మేరకు.. మైసమ్మగుట్టకు చెందిన శివ (24) గత కొంత కాలంగా ఓ మైనర్ బాలిక వెంటపడుతూ ప్రేమించాలని వేధిస్తున్నాడు. వినకపోవడంతో ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించామన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి



మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసిన దళిత జన సమితి నేతలు

మల్లాపూర్: వైద్యం కోసం మని పేద ప్రజలు ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్లితే ఫీజుల పేరిట అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజ నర్సింహాను దళిత జన సమితి నేతలు కోరారు. బుధవారం దళిత జనసమితి వ్యవస్థపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనుమతులు లేకుండా ఎన్నో కార్పొరేట్ ఆస్ప త్రులు పుట్టుకొస్తున్నామని వాటిని నియంత్రిచాలని వినతి పత్రంలో కొరారు.

కుందన్‌పల్లిలో గుర్తుతెలియని వ్యక్తి శవం

కీసర: కుందన్‌పల్లి క్రాస్‌రోడ్ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పెట్రోలింగ్ ఆఫీసర్స్ బుధవారం గుర్తించారు. మృతుని నల్లని ఛాయతో సుమారు 60 సంవత్సరాల వయస్సు, 6 అడుగుల ఎత్తు ఉండి, తెల్ల రంగు చుక్కల చొక్కా, బూడిద రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. తప్పిపోయిన వ్యక్తలు ఎవరైనా ఉంటే పైన పేర్కొన్న గుర్తలతో పోల్చుకొని ఇతర వివరాల కోసం కీసర పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్‌రూరల్: రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మురళీధర్ తెలిపిన మేరకు.. బుధవారం తెల్లవారుజామున కండ్లకోయ పరిధి సీఎంఆర్ చౌరస్తా వద్ద 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలికి చేరుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మరణించినట్లు గుర్తించారు. మృతుడికి 50–55 మధ్య వయస్సు ఉంటుందని, భిక్షాటన చేసే వ్యక్తి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృత దేహన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు



ఉప్పల్: ప్రధాన రహదారులపై ఇసుక దందా చేస్తూ ప్రయాణికులకు, జీహెచ్ఎంసి కార్మికులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి హెచ్చరించారు. రాత్రి వేళల్లో రోడ్డుపైనే ఇసుకను తరలించడం, రోడ్డంతా ఇసుకను చల్లడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వీటితో పాటు రాత్రి పని చేసే జీహెచ్ఎంసి కార్మికులు కూడా అనేక ఇబ్బదులు పడుతున్నారన్నారు. దీంతో రోడ్డుపై ఇసుక దందాను నిలిపివేయాలని కోరుతూ స్థానిక జీహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ బ్యానర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్డుపై ఇసుకను వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డీసీ ఆంజనేయులు, డీఈ చందన, సానిటరీ సూపరివైజర్స్ సుదర్శన్ రావు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు



బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని బోడుప్పల్ కమిషనర్ రామలింగం అన్నారు. వేసవి కాలం దృష్ట్యా డీఈఈ శారదతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పరిశీలనలో భాగంగా వాటర్ లీకేజీలను, తక్షణమే చేయావల్సిన మరమ్మతులు గుర్తించి వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా బోర్ మోటర్ల ద్వారా జరిగే నీటి సరఫరా పని తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఉరి వేసుకొని గృహిణి ఆత్మహత్య



నాగరాణి (ఫైల్)

అల్వాల్: ఉరి వేసుకొని గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. జవహర్‌నగర్‌కు చెందిన సత్యనారాయణ కుమార్తె నాగరాణి (29) నేరేడ్‌మెట్‌కు చెందిన వెంకటాచారితో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నెల 2న నాగరాణి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సమస్యల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

చైర్ పర్సన్‌పై అవిశ్వాసం విరమించుకోవాలి

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్యపై సొంత పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం విరమించుకోవాలని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ సొంత పార్టీ కౌన్సిలర్లకు బుధవారం విజ్ఞప్తి చేశాడు. చైర్ పర్సన్‌పై వైస్ చైర్మన్ మాధవరెడ్డితో పాటు 12 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం లేఖను గత మార్చి 16న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో అందజేశారు. ఈ విషయమై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో చర్చించగా అవిశ్వాసం విరమించుకోవాలని సూచించినట్లు అధ్యక్షుడు తెలిపారు. కారు గుర్తుపై గెలిచిన చైర్ పర్సన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టడంతో పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, అవిశ్వాసం వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లను సముదాయించాలని తెలిపారన్నారు. అవిశ్వాసంపై ఏప్రిల్ 10న నిర్వహించనున్న ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ ఇప్పటికే ఆ కౌన్సిలర్లకు నోటీసులు అందజేశారు. కాగా 9 మంది కౌన్సిలర్లతో చైర్ పర్సన్ మంగళవారం విహార యాత్రకు వెళ్లారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



మేడ్చల్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యకు మండల కురుమ సంఘం నాయకులు నివాళులు అర్పించారు. కొమురయ్య జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కార్యాలయ భవనంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ కొడే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కీసర: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 97వ జయంతిని నాగారం మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరయ్య విగ్రహానికి చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, అనంతరెడ్డి, అన్నం రాజు లావణ్య పాల్గొన్నారు.



ముఖ్య నాయకులను కలిసిన ఈటల



చౌదరిగూడలో రాములుగౌడ్ మద్దతు కోరుతున్న ఈటల రాజేందర్

ఘట్‌కేసర్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శోభారాణితో కలిసి మండలంలోని పలువురు ముఖ్య నాయకులను బుధవారం కలిశారు. చౌదరిగూడ మాజీ సర్పంచ్ రాములు గౌడ్, ప్రతాపసింగారం మాజీ సర్పంచ్ శివశంకర్, గ్రామంలోని మార్వాడీలు, కాచవానిసింగారం మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

బీజేపీలో పలువురి చేరికలు

కీసర: నాగారం మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. మేడ్చల్ అసెంబ్లీ బీజేపీ నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగారం వెస్ట్ గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటేరు మధుసూదన్ రెడ్డితో పాటు ఇతర ప్రతినిధులు రవిచారి, ఎండీ కాసిం, కృష్ణారెడ్డి, పలువురు కాలనీవాసులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర రావు, కర్ర వెంకటేశ్వరరావు, పటేల్, సందే ముత్తయ్య తదితరులు పాల్గొన్నార.

